క్లుప్తంగా

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం


వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జడ్జి కరుణకుమార్

ఆమనగల్లు: జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తాగునీటి సౌకర్యార్థం రూ.60 వేలతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్, కూలర్‌ను శనివారం జిల్లా జడ్జి కరుణకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్‌ను అభినందించారు. కార్యక్రమంలో సివిల్ జడ్జి కాటం స్వరూప, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదీలాల్, క్లబ్ జిల్లా గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, ఆమనగల్లు అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు ఓంకారం, రమేశ్, బాలకృష్ణ, చంద్రశేఖర్, పాష, యాదయ్య, కొండల్‌రెడ్డి, వేణుగోపాల్, చేగూరి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


నూతన కార్యవర్గంతో నాయకులు

ఆమనగల్లు: తలకొండపల్లి మండలం.. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని.. సీఐటీయూ నాయకులు శివశంకర్, గుమ్మడి కురుమయ్యల ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలుగా యాదమ్మ, ప్రధాన కార్యదర్శిగా జంగయ్య, సహాయ కార్యదర్శిగా రమణి, ఉపాధ్యక్షులుగా చెన్నయ్య, జంగయ్య, కోశాధికారిగా నర్సింహ, సభ్యులుగా రాములు, లాలయ్య, నవీన, లక్ష్మమ్మ, అలివేలు, జంగయ్య, సౌందర్య, చెన్నమ్మ, పాండు, లలితమ్మ, నర్సమ్మ, పరమేశ్, వెంకటయ్యలను నియమించారు. తలకొండపల్లి మండల మధ్యాహ్న భోజన పథకం నూతన కమిటీ అధ్యక్షురాలిగా మంజుల, గౌరవ అధ్యక్షుడిగా కురుమయ్య, ప్రధాన కార్యదర్శిగా రమాదేవి, సహాయ కార్యదర్శిగా నాగమణి, ఉపాధ్యక్షులుగా అంజమ్మ, భాగ్యమ్మ, కోశాధికారిగా పద్మమ్మలను ఎన్నుకున్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి


పూజలో రాఘవేందర్‌రెడ్డి తదితరులు

ఆమనగల్లు: ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొనాలని టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సూచించారు. ఆధ్యాత్మిక వారసత్వ సంపద అయిన దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తలకొండపల్లి మండలం చుక్కాపూర్ శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయాన్ని శనివారం ఆయన సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో కొనసాగుతున్న వేద పాఠశాల అభివృద్ధికి రూ.3 లక్షలు విరాళం అందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ వెంకటేశ్వర శర్మ, నాయకులు పోచయ్య, కృష్ణయ్య, నర్సింహ, మల్లయ్య, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, కృష్ణయ్య, అశోక్, శ్రీను, సిద్ధు, వీరయ్య, బాలయ్య, చంద్రయ్య, నవీన్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


సమితి జెండా ఆవిష్కరణలో నాయకులు

ఆమనగల్లు: ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విఠాయిపల్లిలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహ కేకు కట్ చేశారు. కేకు, పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీశైలం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్, నాయకులు దశరథం, యాదయ్య, మల్లేశ్, కృష్ణయ్య, జంగయ్య, భరత్, విఘ్నేశ్ పాల్గొన్నారు.

వీధి దీపాల ఏర్పాటు

ఆమనగల్లు: తలకొండపల్లి మండల కేంద్రంలోని 1వ వార్డుతో పాటు పలు కాలనీలలో శనివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో పలు కాలనీలలో స్ట్రీట్ లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకుడు సురేశ్.. జీపీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా.. ఎలక్ట్రీషియన్ వాసు, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలకు లైట్లు అమర్చారు.

రోడ్డును ఆక్రమించి.. నిర్మాణాలు చేపట్టి

పట్టణ ప్రణాళిక అధికారుల నిర్లక్ష్యం వలన నిర్మాణదారుల ఇష్టారాజ్యం పెరిగిపోయింది. స్థల యజమానులు కనీస నిబంధనలు పాటించకుండా.. రోడ్డును ఆక్రమించి ఇళ్లు, కమర్షియల్ కాంప్లెక్సులు నిర్మిస్తున్నా.. అడ్డుకునే వారు లేరు. ఫలితంగా రవాణా మార్గం సగానికి సగం తగ్గిపోయింది.

- నిర్లక్ష్యం వీడని అధికారులు
- నిబంధనలు పట్టని నిర్మాణదారులు
- ఇష్టారాజ్యంగా రోడ్డు ఆక్రమణ
- కుంచించుకుపోయిన రహదారి
- అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్


రహదారిపైనే మెట్ల నిర్మాణం, బోర్డుల ఏర్పాటు


రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

తుర్కయంజాల్: సాగర్ రహదారి నుంచి తుర్కయంజాల్ గ్రామానికి వెళ్లే మార్గంలో నిర్మాణదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రోడ్డును ఆక్రమిస్తూ అడ్డదిడ్డంగా ఇళ్లు, దుకాణ సముదాయాలు నిర్మిస్తున్నారు. సెట్‌బ్యాక్ నిబంధనలు పక్కనపెట్టి, పార్కింగ్ సదుపాయం లేకపోయినా వ్యాపార సంస్థలకు అద్దెకు ఇస్తున్నారు. దీంతో ఆయా దుకాణాలకు వచ్చే కొనుగోలు దారులు తమ వాహనాలకు రోడ్లపై నిలిపి వేస్తున్నారు. ఫలితంగా ట్రాఫిక్ ఇక్కట్లు నిత్యకృత్యం అవుతున్నాయి. వీటికి తోడు ఆదివారం సంత, కూరగాయల దుకాణాల వలన మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. సంబంధిత అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వీడటం లేదు. నిర్మాణదారులు నిబంధనలు పట్టించుకోవడం లేదు.

అంబేడ్కర్ కూడలి నుంచి..

సాగర్ రహదారి అంబేడ్కర్ కూడలి నుంచి నైలా వరకు గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలోనూ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టలేదు. 2018 ఆగస్టు 2 నుంచి మున్సిపాలిటీగా మారినా పరిస్థితిలో మార్పు రాలేదు. టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా అనుమతులు పొందాక ఇష్టారీతిన భవనాలను నిర్మించారు. నిర్మిస్తూనే ఉన్నారు. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ భవనాల నిర్మాణం చేపడుతున్నారు. హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్ నిబంధనల ప్రకారం 80 ఫీట్ల రోడ్డు ఉంది. దీని ప్రకారమే నిర్మాణ అనుమతులను మంజూరు చేయాలి. కానీ అధికారులు అవేవి పట్టించుకోకుండా పర్మిషన్ ఇస్తుండటంతో రోడ్డు ప్రస్తుతం 40 ఫీట్లు లేని దుస్థితి. రోడ్డుకు ఇరువైపులా కనీసం 20 ఫీట్ల చొప్పున సెట్‌బ్యాక్ తీసుకుంటేనే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుంది.

రోడ్డును ఆక్రమించి..

వాహనాల రాకపోకలు, పార్కింగ్ ఇబ్బందులు తలెత్తుతుండటంతో గతంలో మున్సిపల్ అధికారులు ఏ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా రోడ్డు ఆక్రమణలను తొలగించారు. దుకాణాల ఎదుట ఏర్పాటు చేసిన రేకుల షెడ్‌లు, మెట్లు, బోర్డులను తీసివేశారు. దీంతో కొంత కాలం చాలామంది భయపడి వెనక్కితగ్గారు. ఆ తరువాత అంతా షరామామూలే అన్నట్లుగా యథావిధిగా షెడ్‌లు, బోర్డులు రోడ్లపైనే వెలిశాయి. దీంతో దుకాణాల ఎదుట ద్విచక్ర వాహనాలు కూడా పార్కింగ్ చేయలేని పరిస్థితి. తాజాగా నిర్మించిన ఓ షాపింగ్ మాల్.. నిర్మాణం అక్రమమేనని, ఇది చాలదన్నట్లు రోడ్డును ఆక్రమించి, మెట్లను నిర్మించినట్లు సమాచారం. అధికారుల నిర్లక్ష్యం వలనే అక్రమ నిర్మాణాలు, రోడ్డు ఆక్రమణలు కొనసాగుతున్నాయని, ఇప్పటికైనా స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమై కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

చర్యలు తప్పవు

రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. దుకాణాల ఎదుట రేకుల షెడ్‌లు, బోర్డులను ఏర్పాటు చేసిన వారు స్వచ్ఛందంగా తొలగించాలి. లేదంటే స్పెషల్ డ్రైవ్ చేపట్టి, వాటిని తొలగిస్తాం. ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు నిర్వహించే వారు రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలి.

– కె.అమరేందర్ రెడ్డి, కమిషనర్, తుర్కయంజాల్

అరెస్టులు అప్రజాస్వామికం

- ప్రజా సమస్యలపై నిలదీస్తారనే నిలువరింపు
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు సామేల్


పట్నం రాణా ఆవరణలో సీపీఎం నేతలు

ఇబ్రహీంపట్నం: అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రజా సమస్యలపై నిలదీస్తారనే భయంతోనే.. ప్రతిపక్ష పార్టీల నేతలను ప్రభుత్వం అరెస్టు చేయించిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు సామేల్ ఆరోపించారు. ఇది అప్రజస్వామికమన్నారు. శనివారం తెల్లవారుజామున సీపీఎం నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలు జరిగిన ప్రతిసారి.. ఏ ప్రభుత్వం ఉన్నా ఇలాగే చేయిస్తుందని విమర్శించారు. రేవంత్ సర్కార్.. ప్రజా సమస్యలను విస్మరించిందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో పార్టీ మండల కార్యదర్శి బుగ్గరాములు, స్వప్న, అరుణ, యాదగిరి, దశరథ, బాలరాజ్, పుష్ప, కాంతమ్మ, బాలమణి, మణెమ్మ, భారతమ్మ ఉన్నారు.

కేంద్రం నిర్లక్ష్యంతోనే యూరియా కొరత

మాడ్గుల: కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే తెలంగాణలో యూరియా కొరత ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి అవసరమైన యూరియాను సరఫరా చేయకపోవడం వలనే రైతులకు కష్టాలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రస్తుత సీజన్‌లో రాష్ట్రానికి 9.8లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు కేవలం 5.72లక్షల మె.ట మాత్రమే వచ్చిందన్నారు. అయినప్పటికీ రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

స్థలాల పంపిణీలో చిత్తశుద్ధిలేని సర్కార్



తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం శ్రేణులు

- పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి
- సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

యాచారం: పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే విషయంలో సర్కార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ ఆరోపించారు. చింతపట్ల గ్రామంలో 2004లో సర్వే నంబరు 208, 209, 210లో పేదల కోసం కొనుగోలు చేసిన రెండు ఎకరాల పది గుంటల భూమిలో వారికి స్థలాల ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇరవై ఏళ్ల క్రితం కొనుగోలు చేసి, ఇంత వరకు కేటాయించకపోవడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎస్సీ కుటుంబాల్లో ఎంతో మంది స్థలాలు లేక ఇందిరమ్మ ఇళ్లు పొందలేక పోతున్నారన్నారని తెలిపారు. ఇదే విషయమై కలత చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందేని చెప్పారు. పేదల కోసం కొనుగోలు చేసిన భూమిలో లేవుట్ వేసి, పంపిణీ చేయాలని కోరారు. లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆ భూమిని స్వాధీనం చేసుకొని, అర్హులకు అందజేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ అయ్యప్పకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు అంజయ్య, మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య, బ్రహ్మయ్య, చందునాయక్, నాయకులు వెంకటయ్య, సత్యం, గిరికాంత్, నర్సింహ, రమేష్, కృష్ణ, జంగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణనాథులకు పూజ


ఇబ్రహీంపట్నం: అంబేడ్కర్ కూడలిలో పూజలందుకొంటున్న వినాయకుడు

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వాడవాడలా కొలువైన గణనాథులకు నాలుగో రోజు శనివారం భక్తజనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు అన్నదానం చేశారు.

చెరువు, కుంటల పరిశీలన

కడ్తాల్: చెరువులు, కుంటలపై పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఎలిగకుంట, దేవర చెరువు, కుమ్మరికుంట, గుర్లకుంట, పెద్దికుంటలను శనివారం తహసీల్దార్ ముంతాజ్, ఇరిగేషన్ డీఈఈ నరేందర్‌రెడ్డి ఏఈ మహేందర్‌రెడ్డిలు పరిశీలించారు. వాటికి సంబంధించిన భూముల్లో ఎలాంటి కట్టడాలు లేనప్పటికీ.. పూర్తిస్థాయిలో సర్వే చేయనున్నామని తెలిపారు. అనంతరం హద్దురాళ్లను ఏర్పాటు చేయిస్తామని పేర్కొన్నారు. ఆక్రమణలకు గురైనట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో రైతులు రవీందర్‌రెడ్డి, భూమయ్య, సర్వేయర్లు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

పింఛన్లు పెంచాలి

- పేదలను పట్టించుకోని ప్రభుత్వం
- ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు బాబుమాదిగ


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కందుకూరు: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారుల పింఛన్లు పెంచాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగళ్ల బాబుమాదిగ, ఉపాధ్యక్షుడు బక్కని రవిమాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయా సంఘాల నాయకులతో సమావేశమై మాట్లాడారు. వృద్ధులు, వితంతువుల పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల చొప్పున పెంచుతానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి 20 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. భూములు ఉన్నవారికే రైతుబంధు, రైతు భరోసా పేరుతో డబ్బులు ఖాతాల్లో జమ చేస్తున్నారని విమర్శించారు. పేదలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పెన్షన్‌దారుల పక్షాన పోరాటం చేయడానికి సెప్టెంబర్ 8న మంద కృష్ణమాదిగ కందుకూరుకు వస్తున్నారని, పింఛన్‌దారులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మస్కు బాబుమాదిగ, మంద సాయిలు, నాయకులు కుమార్‌మాదిగ, మంద నరసింహ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు గండిపేట జంగయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లేపల్లి కృష్ణ, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు జంగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్, నాగార్జున, నాయకులు ఎర్ర గణేశ్, అందుగుల కృష్ణ, కంద పెద్ద నరసింహ, ముచ్చర్ల నరసింహ, పి.జంగయ్య, పి.రాములు, కె.వెంకటేశ్, జి.వెంకటయ్య, డాక్టర్ జంగయ్య, నవీన్, మల్లేష్, నర్కుడ అర్జున్, రాము, భిక్షపతి, నరసింహ, యాదయ్య, కృష్ణ, అంజయ్య, నవీన్ పాల్గొన్నారు.

'స్థానిక'ంలో సత్తాచాటుతాం

- మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి
- బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


ఎమ్మెల్యే సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

మహేశ్వరం: స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటుతామని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఆమె సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీజేపీ మత విద్వేశాలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలతో ప్రజలు విసుగు చెందారని తెలిపారు. ఈక్రమంలో ఆయా పార్టీలకు చెందిన మద్దతుదారులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని స్పష్టంచేశారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా పార్టీలకు గుణపాఠం తప్పదన్నారు. బీఆర్‌ఎస్‌ను వీడి ఇతర పార్టీల్లో చేరిన వారు మళ్లీ సొంత గూటికి వస్తున్నారని తెలిపారు. బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో నాయకులు బూర్గుల నవీన్ కుమార్, సుధాకర్, మహేందర్, నగేష్, బాల్‌రాజ్, నాగేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బండారి లింగం ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ లతీఫ్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కర్రె రాజు, చాన్‌పాషా, రఘు, రాజు, కుర్మ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సహకరించండి


యాచారం: ఎంపీడీఓ రాధారాణికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ శ్రేణులు


అబ్దుల్లాపూర్‌మెట్: సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు


ఆమనగల్లు: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రెహమాన్

- ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలపండి
- ఎంపీడీఓలు రాధారాణి, సుజాత
- రాజకీయ పక్షాలతో అధికారుల సమీక్ష

యాచారం: స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాజకీయ పక్షాల నాయకులు సహకరించాలని ఎంపీడీఓ రాధారాణి అన్నారు. యాచారం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీ ముసాయిదా ఓటర్ల, పోలింగ్ కేంద్రాల జాబితాపై వివిధ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. నేతల సహకారంతోనే ఎన్నికలు శాంతియుతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ అయ్యప్ప, మండల పంచాయతీ అధికారి శ్రీలత, వివిధ పార్టీల నాయకులు ఆలంపల్లి నర్సింహ, విజయ్‌నాయక్, తాండ్ర రవీందర్, గౌర నర్సింహ, జయప్రకాష్, గోగికార్ రమేష్, నడుకుడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆ ఓట్లను తీసేయండి

మండల పరిధి పలు గ్రామాల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయని, వెంటనే గుర్తించి తొలగించాలని బీజేపీ శ్రేణులు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఒక వార్డు ఓటర్లను మరో వార్డుల్లో చేర్చారని, వాటిని మార్చాలని సూచించారు. మృతి చెందిన వారి పేరిట ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించాలని పేర్కొన్నారు. ఇందులో బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్‌నాయక్, మాజీ అధ్యక్షుడు రవీందర్, నాయకులు రమేష్, కృష్ణ ఉన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని అధికారులు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి మాట్లాడారు. ప్రస్తుత ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పులు ఉంటే తెలపాలని, నేతల అభిప్రాయాలు, సూచనలతో సెప్టెంబర్ 2న తుది జాబితాను వెల్లడిస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీఓ మధుసూదనాచారి, పంచాయతీరాజ్ డీఈ ఇంద్రాసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీఓ రెహమాన్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటించిందని చెప్పారు. వాటిపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31 లోపు తెలపాలన్నారు. సమావేశంలో ఎంపీఓ వినోద తదితరులు పాల్గొన్నారు.

వాటిని తొలగించాలి

ఇబ్రహీంపట్నం: గ్రామానికి సంబంధం లేని వ్యక్తుల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బుగ్గరాములు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఓటర్ జాబితాపై రాజకీయ నాయకులతో ఎంపీడీఓ వెంకటమ్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.. తుర్కగూడ, చర్లపటేల్‌గూడలో నమోదైన మాజీ ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మహిపాల్ పేర్లను జాబితా నుంచి తొలగించాలని వినతిపత్రం అందజేశారు.


ఇబ్రహీంపట్నం: ఎంపీడీఓ వెంకటమ్మకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

2న ఓటరు తుది జాబితా


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుజాత

కడ్తాల్: స్థానిక ఎన్నికల నిర్వాహణకు తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఎంపీడీఓ సుజాత కోరారు. శనివారం కడ్తాల్ ఎంపీడీఓ సమావేశపు హాలులో వివిధ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రతులను ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. వాటిని పరిశీలించి, ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 31లోగా తెలపాలని సూచించారు. అనంతరం సెప్టెంబర్ 2న తుది జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. తహసీల్దార్ ముంతాజ్, ఎంపీఓ లాలయ్య, సీనియర్ అసిస్టెంట్ రాజ హన్మంత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు మహేశ్, నాయకులు లక్ష్మణ్‌నాయక్, జహంగీర్‌అలీ తదితరులు ఉన్నారు.